www.prajasakti.com

ప్రజాశక్తి

శుక్రవారం 8 నవంబర్ 2024

శిశువుల పట్ల జాగ్రత్త వహించాలి

ప్రజాశక్తి - కడప

శిశువుల పట్ల జాగ్రత్తలు పాటించాలని సీనియర్ సివిల్ జడిఎస్. బాబా ఫక్రుద్దీన్ సూచించారు. 'శిశు రక్షణ దినోత్సవం'సందర్భంగా గురువారం కడప టౌన్ కొండాయ పాలెంలోని శిశుగృహంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ శిశు రక్షణ దినోత్సవ ప్రాముఖ్యతను తెలియజేశారు. శిశువుల పట్ల జాగ్రత్తలు పాటించాలి, సకాలంలో వ్యాక్సినేషన్లు వేయించాలి అని సూచించారు. పిల్లలకు అందుతున్న సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ వారి బాలల సంరక్షణ కోసం స్నేహపూర్వక న్యాయ సేవలు పథకం 2015, లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100 మొదలగు అంశాలను వివరించారు, కార్యక్రమంలో శిశు గృహ మేనేజర్ కుమారి సిబ్బంది, పిల్లలు పాల్గొన్నారు.

కుర్చీ కోసం కొట్లాట

మేయర్, ఎమ్మెల్యే వాగ్వాదం

ఎమ్మెల్యే తీరుకు నిరసనగా పాలక వర్గం వాకౌట్

రసాభాసగా కార్పొరేషన్ సర్వసభ్య సమావేశం

వాగ్వివాదానికి దిగుతున్న మేయర్ సురేష్‌బాబు, ఎమ్మెల్యే మాధవి

వాకౌట్ చేస్తున్న కార్పొరేటర్లు

ప్రజాశక్తి-కడప అర్బన్

ప్రజా సమస్యలపై చర్చించాల్సిన కార్పొరేషన్ సర్వసభ్య సమావేశం రసాభాసగా మారింది. పాలకవర్గం, మేయర్, అధికార పార్టీ ఎమ్మెల్యే మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. సభకు హాజరైన ఎమ్మెల్యే మాధవి మేయర్ సురేష్‌బాబు కుర్చీ పక్కన తనకు కుర్చీ వేయలేదని నిరసన తెలియజేశారు. దీంతో ప్రజా సమస్యలు అటకెక్కాయి. కార్పొరేషన్‌లో అవినీతి చోటు చేసుకుందని, దీనిని ఎక్కడ లేవనెత్తుతామో అని భయపడి, మహిళా ఎమ్మెల్యేకి ఇవ్వాల్సిన మర్యాద ఇవ్వకుండా కుర్చీల ఆట ఆడారని ఎమ్మెల్యే మాధవి విమర్శించారు. మేయర్‌పై ఎమ్మెల్యే అవినీతి ఆరోపణలు చేయడంతో ఇరువురి మధ్య మాటల యుద్ధం కొనసాగింది. గురువారం కడప నగరపాలక సంస్థలో సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశారు. మేయర్ అనుమతితో మైక్ తీసుకుని సర్వసభ్య సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడారు. అజెండాకు సంబంధించిన అంశాలు కాకుండా ఇతర అంశాలు ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉండడంతో మేయర్, కార్పొరేటర్లు అభ్యంతరం తెలిపారు. లేచి నిలబడి నిరసన తెలిపారు. ఎక్స్ అఫీషియో మెంబర్‌గా వచ్చాను, ప్రజా సమస్యలపై మాట్లాడుతూ ఉన్నాను, అడ్డు తగల వద్దని కోరారు. దీంతో అజెండా ప్రకారము వెళ్లాలని సభ్యులు కోరారు. గతంలో తనను సన్మానించిన కార్పొరేటర్లు ఇప్పుడు ఎందుకు సహకరించడం లేదని ప్రశ్నించారు. మహిళా ఎమ్మెల్యే అని చూడకుండా దాడికి ప్రయత్నిస్తారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల మద్దతు తనకు ఉందని, మహిళా ఎమ్మెల్యేను అవమానిస్తే మహిళలదరినీ అవమానించినట్లేనని చెప్పారు. అవినీతి బయటపడుతుంది తనను అడ్డుకుంటున్నారని పేర్కొన్నారు. పదేళ్లుగా మేయర్‌గా ఉన్న సురేష్‌బాబు మహిళా సభ్యులకు మాట్లాడే అవకాశం ఇవ్వలేదని, ఎమ్మెల్యేగా ఒక మహిళ మాట్లాడుతూ ఉంటే అడ్డు తగులుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వైసిపి కార్పొరేటర్లు గోల చేయడంతో సభ రసాభాసగా మారింది. మేయర్, కార్పొరేటర్లు వాకౌట్ చేసి సభ నుంచి వెళ్లిపోయారు. కార్పొరేషన్ ఎదుట టిడిపి నాయకులు మేయర్ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

సమావేశానికి మూడంచెల భద్రత

కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశానికి టిడిపి నాయకులు వచ్చి కూర్చుని కార్పొరేటర్లకు ఇబ్బంది కలిగిస్తున్నారని ఎస్‌పికి ఫిర్యాదు చేసిన నేపథ్యంలో కార్పొరేషన్ వద్ద మూడు అంచల భద్రత పోలీసులు కల్పించారు. గురువారం కౌన్సిల్ సమావేశానికి హాజరయ్యే వారి ఐడి కార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఐడి కార్డులు ఉన్నవారిని లోనికి అనుమతించారు. ప్రెస్ క్లబ్ సమీపంలో పోలీసులు తనిఖీలు నిర్వహించారు.

బాయ్ కాట్ చేయని ఒకే ఒక్క కార్పొరేటర్ ..

ఎమ్మెల్యే మాధవి తీరుకు నిరసనగా మేయర్, 48 మంది కార్పొరేటర్లు కార్పొరేషన్ సర్వసభ్య సమావేశం నుంచి వాక్ అవుట్ చేశారు. టిడిపికి చెందిన ఒకే ఒక్క కార్పొరేటర్ ఉమాదేవి కౌన్సిల్ సమావేశంలో కూర్చుండిపోయారు. అధికారికంగా సర్వసభ్య సమావేశం వాయిదా పడింది అని ప్రకటన వచ్చేవరకు ఆమె అక్కడి నుంచి వెళ్లలేదు.

వాకౌట్ చేయని కార్పొరేటర్ ఉమాదేవి

ఎమ్మెల్యే గౌరవాన్ని నిలబెట్టుకోలేదు : మేయర్

మీడియాతో మాట్లాడుతున్న మేయర్

ఎమ్మెల్యే మాధవికి గౌరవం ఇచ్చి మేయర్ సీటు పక్కన కూర్చోబెట్టాం. ఆమె ఆ గౌరవాన్ని నిలుపుకోలేక పోయారు. అందుకే కుర్చీ కింద వేశామని మేయర్ సురేష్ బాబు పేర్కొన్నారు. తన ఛాంబర్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. అగౌరవ పరచాలనుకుంటే ఆమెను లోపలికి అనుమతించకుండా నిరసన తెలి యజేసేవారమని, కానీ ఆమెను గౌరవించి లోపలికి అనుమతించామని పేర్కొన్నారు. ఎక్కువ కాలం ప్రతిపక్షంలోనే ఉన్నామని చెప్పారు. ఏ పార్టీ వారికైనా గౌరవం, మర్యాద పూర్వకంగా వ్యవహరించామని పేర్కొన్నారు. గత సమావేశంలో మహిళా కార్పొరేటర్‌ను అవమానంగా ఎమ్మెల్యే మాట్లాడరని తెలిపారు. నియంతలా వ్యవహరిస్తు న్నారని విమర్శించారు. ప్రజా సమస్యలపై చర్చించకుండా వాదనకు దిగడం సరికాదని తెలిపారు. ఎక్కడైనా ఎమ్మెల్యేలు సమావేశంలో కింద ఉన్న కుర్చీలలో కూర్చుంటారని తెలిపారు. ఎమ్మెల్యే ఒకసారి గమనిస్తే మంచిదని హితో పలికారు. సమావేశంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎం.వి. రామచంద్రారెడ్డి, డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

భయపడే వారెవరూ లేరు : ఎమ్మెల్యే

మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

కార్పొరేషన్ సర్వ సభ్య సమా వేశంలో మహిళా ఎమ్మెల్యేగా ఉన్న తనకు కుర్చీ వేయ ం క ్ ం ం డా అవమానిస్తూ.. భయ పెట్టాలని చూస్తే ఇక్కడ భయపడే వారు ఎవరూ లేరని.. నాపై దాడి చేస్తే కడప నియో జకవర్గ మహిళలపై దాడి చేసినట్లేనని ఎమ్మెల్యే మాధవి అన్నారు. మీడియాతో ఆమె మాట్లాడుతూ ప్రజాప్రతినిధులకు మాట్లాడే అవకాశం గతంలో ఇచ్చేవారని పేర్కొన్నారు. ఇప్పుడు ఎందుకు ఇవ్వరని ప్రశ్నించారు. కార్పొరేషన్ నిధులు దోచేశారని, అవుట్ సోర్సింగ్ పేరుతో నిధులు కాజేశారని, దేవుని కడప చెరువు బ్యూటిఫికేషన్ ఏమైందన్నారు. మేయర్‌కు తొత్తుగా పని చేయాల్సిన అవసరం కార్పొరేటర్లకు లేదని తెలిపారు. అవినీతి తిమింగలాన్ని బయటకు లాగుదామని హెచ్చరించారు. కుర్చీ తీసేస్తే ఏడుస్తాం అనుకున్నారా తాను అలాంటి వ్యక్తిని కాదన్నారు. టిడిపి జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మేయర్ సురేష్ బాబు ఎన్నికల్లో లోపాయి కారీ ఒప్పందం కుదుర్చుకున్నారని, టిడిపికి సహకరించారని, రూ.3 కోట్లు డబ్బులు తీసుకున్నారని ఆ పార్టీ వారికి తెలిసిపోయింది, దీంతో చరిష్మా ఎక్కడ తగ్గిపోతుందో అని ఎమ్మెల్యే కుర్చీ తీసివేసి శునకానంగం పొందుతున్నారని పేర్కొన్నారు. 50 మంది కార్పొరేటర్లలో సూర్యనారాయణ మాత్రమే టిడిపి వైపు ఉన్నాడని తెలిపారు. ఆడ పులిని చూసి భయపడుతున్నారా అని ప్రశ్నించారు. మహిళా కార్పొరేటర్లు అభివృద్ధి కోసం టిడిపి వైపు రావాలని కోరారు. మొదటిసారి ఎమ్మెల్యే మాధవి కార్పొరేషన్ సర్వసభ్య సమావేశానికి హాజరైనప్పుడు గౌరవించిన కార్పొరేటర్లకు ధన్యవాదాలు తెలిపారు. మోసగాళ్ల చేతిలో పడి మోసపోవద్దని హితవు పలికారు.

ఇన్‌ఛార్జి ఎస్‌పిగా విద్యా సాగర్ నాయుడు

ప్రజాశక్తి - కడప అర్బన్

వైఎస్ఆర్ జిల్లా ఇన్‌ఛార్జి ఎస్‌పిగా విద్యాసాగర్ నాయుడు గురువారం బాధ్యతలు స్వీకరించారు. పూర్వపు ఎస్‌పి హర్షవర్ధన్ రాజును బదిలీ చేయడంతో ఆయన స్థానంలో అన్నమయ్య జిల్లా ఎస్‌పికి రాష్ట్ర ప్రభుత్వం అదనపు బాధ్యతలు అప్పగించింది. వైసిపి సోషల్ మీడియా కార్యకర్త వర్రా రవీందర్‌రెడ్డిని ఎప్పుడు అదుపులోకి తీసుకుంటారనే ప్రశ్నకు సమాధానం ఇస్తూ త్వరలో పట్టుకుంటామని చెప్పారు. మొదట అరెస్టు చేసి నోటీసులు ఇచ్చి పంపిన ఘటనలో చిన్న చౌక్ సిఐ తేజో మూర్తి సస్పెన్షన్‌కు గురయ్యారని తెలిపారు.

క్రీడాంధ్రప్రదేశ్‌గా మారుస్తాం

- శాప్ చైర్మన్ రవినాయుడు

ప్రజాశక్తి - కడప

ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రాన్ని క్రీడాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో దేశంలోనే అత్యుత్తమ సమగ్ర క్రీడా విధానాన్ని తీసుకురానున్నట్లు ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ అనిమిని రవి నాయుడు పేర్కొన్నారు. గురువారం స్థానిక జిల్లా ప్రాధికార సంస్థ మునిసిపల్ స్టేడియం కార్యాలయంలో శాప్ ఛైర్మన్ రవి నాయుడు, అధికారులతో కలసి మీడియా సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా శాప్ చైర్మన్ రవి నాయుడు మాట్లాడుతూ క్రీడా ప్రతిభను ప్రోత్సహించి, అత్యుత్తమ శిక్షణ అందించి రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించేలా కార్యాచరణతో నూతన సమగ్ర క్రీడా విధానం రూపకల్పన చేశామని చెప్పారు. ఐదేళ్లల్లో రాష్ట్రంలో క్రీడా వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేశారన్నారు. దాదాపు రూ. 119 కోట్లతో ఆడుదాం.. ఆంధ్రా అంటూ క్రీడలను రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకున్నారని విమర్శించారు. దీనిపై నిర్దిష్ట ప్రణాళికతో అక్రమాలను వెలికితీసి చట్టపరంగా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. 2014-19లో ముఖ్యమంత్రి హయాంలో క్రీడా వికాస కేంద్రాలు, ఇండోర్, అవుట్‌డోర్ స్టేడియాలు, మల్టీపర్పస్ స్టేడియాలతో క్రీడాభివృద్ధికి కృషి చేశారన్నారు. తర్వాత కాలంలో 80-90 శాతం మేర పూర్తయిన క్రీడా వికాస కేంద్రాలను సైతం మిగిలిన పనులు పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురాకుండా నిర్లక్ష్యం చేశారన్నారు. ఆర్థికంగా ఇబ్బందులున్నప్పటికీ ముఖ్యమంత్రి చొరవతో రాష్ట్రాన్ని క్రీడల పరంగా అభివృద్ధి చేస్తామని చెప్పారు కార్యక్రమంలో సమావేశంలో కడప ఎమ్మెల్యే మాధవి, పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసులు రెడ్డి, ఇతర స్థానిక నాయకులు, స్టేడియం సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న చైర్మన్ రవి నాయుడు

'యువ ఉత్సవ్'లో ప్రతిభ చాటాలి

ప్రజాశక్తి - కడప అర్బన్

మాట్లాడుతున్న మణికంఠ

యువత జిల్లా స్థాయి యువ ఉత్సవాలలో పాల్గొని తమ ప్రతిభను నిరూపించుకోవాలని నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువ అధికారి కె.మణికంఠ పిలుపునిచ్చారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వశాఖ నెహ్రూ యువ కేంద్ర ఆధ్వ ర్యంలో యోగి వేమన విశ్వవిద్యాలయంలో ఈ యువ ఉత్సవ్ ఉంటుందని తెలిపారు. ఇండియా-2047 అనే అంశం పై పెయింటింగ్, కవితవ్యం, మొబైల్ ఫొటోగ్రఫీ, డిక్లేమసిన్ విభాగాలలో వక్తృత్వ పోటీలు, కల్చరల్, ట్రెడిషనల్, ఫోక్(గ్రూప్), సైన్స్ ఎగ్జిబిషన్ మేళా , ఇతర పోటీలు ఉంటాయని పేర్కొన్నారు. ఈ పోటీలు జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి, రాష్ట్ర స్థాయి నుంచి దేశ స్థాయికి పంపుతామన్నారు. గెలుపొందిన విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ నగదు బహుమతులు ఉంటాయన్నారు. జిల్లా లోని యువత ఈ పోటీలలో పాల్గొని తమ ప్రతిభను నిరూపించుకోవాలని చెప్పారు. యువ ఉత్సవ్‌లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. యువ ఉత్సవ్‌లో తమ పేర్లు https://forms.gle/h1faMTSLvc9oEKBqలో నమోదు చేసుకోవాలన్నారు. ఇతర వివరాలకు 9177616677 లో సంప్రదించలన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు కెఎస్ఆర్ఎం విద్యార్థి

ప్రజాశక్తి - కడప అర్బన్

రాష్ట్రస్థాయి సీనియర్ బాల్ బ్యాడ్మింటన్ సెలక్షన్స్ -2024లో కెఎస్ఆర్ఎం విద్యార్థిని రేనాటి భార్గవికి చోటు దక్కింది. వైఎస్ఆర్ జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన సీనియర్ మెన్, అండ్ ఉమెన్ పోటీలో విజయం సాధించారు. రాష్ట్ర స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలు ఈనెల 8,9,10 వ తేదీలలో కర్నూలు జిల్లాలోని నంద్యాలలో నిర్వహించనున్నారు. పోటీలకు కెఎస్ఆర్ఎం ఇంజినీరింగ్ కళాశాలలో 3వ సంవత్సరం ఇసిఇ చదువుతున్న రేనాటి భార్గవి పోటీలకు ఎంపిక అయ్యారు. ఈ సందర్భంగా కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి, అభినందిస్తూ నేషనల్స్‌కు అర్హత సాధించి కప్పు గెలవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.ఎస్.ఎస్ మూర్తి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ టి.ఎన్.ప్రసాద్, కళాశాల పీడీలు టీ.నారాయణ, బి.వంశీ నాయక్ పాల్గొన్నారు.

భార్గవిని అభినందిస్తున్న కళాశాల బృందం

నాణ్యమైన విద్యుత్‌ను అందించడమే లక్ష్యం : కలెక్టర్

ప్రజాశక్తి - మైలవరం (జమ్మలమడుగు రూరల్)

రాష్ట్రంలోని అన్ని నియోజక వర్గాల ప్రజలు, రైతులకు లో- ఓల్టేజీ సమస్యలు లేకుండా నాణ్యమైన విద్యుత్‌ను అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి అన్నారు. రాజధాని పరిధిలోని తాలాయపాలెం నూతన విద్యుత్ సబ్ స్టేషన్ నుంచి వర్చువల్ ద్వారా పలు జిల్లాలతో పాటు వైఎస్ఆర్ జిల్లాలోని మైలవరం మండలం తలమంచిపట్నం వద్ద 400 కెవి సబ్ స్టేషన్ లైన్ పనులకు, మైదుకూరు వద్ద 220 కెవి సబ్ స్టేషన్ లైన్ల అనుసంధాన నిర్మాణ పనులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంబంధిత శాఖల మంత్రులు, కార్యదర్శులతో కలిసి శంఖుస్థాపన చేశారు. మైలవరం మండలం తలమంచిపట్నం గ్రామంలో 400 కెవి నూతన సబ్ స్టేషన్ ఆవరణంలో విస్తరణ పనుల కోసం ఏర్పాటు చేసిన శిలాఫలకాల ఆవిష్కరణ కార్యక్రమానికి కలెక్టర్ తోపాటు, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి హాజ రయ్యారు. ఈ సందర్భంగా జిల్లా మాట్లాడుతూ ఎపి ట్రాన్స్‌మిషన్ కార్పొరేషన్ అఫ్ ఆంధ్రప్రదేశ్ లిమిటెడ్ సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలో మొట్టమొదటి సారిగా మైలవరం మండలం, తలమంచిపట్నం గ్రామంలో రూ.193.30 కోట్ల వ్యయంతో 98.17 ఎకరాల విస్తీర్ణంలో 400 కె.వి. విద్యుత్ ఉపకేంద్రాన్ని 2016 జులై 15 న శంకుస్థాపన చేశారన్నారు. విద్యుత్ ఉపకేంద్రం ద్వారా వైఎస్ఆర్ కడప, అనంతపురం జిల్లాల్లో ఉత్పత్తి అయ్యే పవన, సోలార్ విద్యుత్ గ్రిడ్ అనుసంధానించే పనుల కోసం శిలాఫలకాన్ని ఆవిష్కరించామని చెప్పారు. జిల్లాలో ఇప్పటివరకు 400 కెవి సబ్ స్టేషన్ లేదని, జిల్లాను పారిశ్రామికంగా మరింత అభివృద్ధి చేస్తున్న నేపథ్యంలో జమ్మలమడుగు మండల ప్రాంత పరిధిలో ముఖ్యమంత్రి ప్రస్తుతం ఈ ప్రాంతంలో పారిశ్రామిక, వ్యవసాయ, గృహావసరాలను తీర్చేందుకు 400 కెవి విద్యుత్ ఉప కేంద్రాన్ని విస్తరిస్తారని తెలిపారు. ఈ విద్యుత్ ఉపకేంద్రం నుండి 1630 ఎంవిఎ సామర్థ్యం కల్గిన ట్రాన్స్‌ఫార్మర్ల నుంచి వివిధ సంస్థల ద్వారా మొత్తం 1397.50 మెగావాట్ల నాణ్యమైన విద్యుత్ ను నిరంతరాయంగా సరఫరా చేస్తామని చెప్పారు.ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న అనేక అభివృద్ధి పనులకు సంబంధించి ప్రభుత్వం నుండి సహాయ సకహకారాలు తప్పక అందిస్తామన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఒకే దేశం ఒకే కరెంట్ అన్న నినాదంతో భవిష్యత్తులో మన జిల్లా నుంచి దేశానికి కూడా విద్యుత్ అందించే స్థాయికి మన జమ్మలమడుగు నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ విద్యుత్ ఉపకేంద్రం అనుసంధానం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఇతర జిల్లాలకు కూడా నాణ్యమైన విద్యుత్‌ను అందించే అవకాశం కలుగుతుందన్నారు. రానున్న కాలంలో జమ్మలమడుగు నియోజకవర్గం పారిశ్రామికంగా మరింత అభివృద్ధికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయన్నారు. ప్రధానంగా జమ్మలమడుగు, ప్రొద్దుటూరు, యర్రగుంట్ల, దువ్వూరు, పోరుమామిళ్ళ, చక్రాయపేట, తదితర ప్రాంతాలకు లో ఓల్టేజీ సమస్య తీరటంతో పాటు నాణ్యతతో కూడిన మెరుగైన విద్యుత్ అంద నుందన్నారు. కార్యక్రమంలోజమ్మలమడుగు ఆర్‌డిఒసాయిశ్రీ, ట్రాన్స్ కో సిఇ కృష్ణమనాయుడు, ఎస్ఇలు శ్రీనివాసరావు (ఎలెక్ట్రికల్), విశ్వేశ్వర్ రెడ్డి (సివిల్), శ్రీనివాసరావు, ఎపి ఎస్‌పిడిసిఎల్ ఎస్.రమణ, టిడిపి జమ్మలమడుగు నియోజ కవర్గ ఇన్‌ఛార్జి చదిపిరాళ్ల భూపేష్ రెడ్డి, ఆయా విద్యుత్ శాఖల ఇఇలు, ఎఇలు, ఇంజనీర్లు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు స్థానిక నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

400 కెవి సబ్‌స్టేషన్ పనులకు శంకుస్థాపన చేస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే

220 కెవి సబ్‌స్టేషన్‌కు శంకుస్థాపన

మైదుకూరు(చాపాడు) : స్థానిక మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డులో ఏర్పాటు చేయబోయే 220 కెవి సబ్ స్టేషన్‌కు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వర్చువల్ పద్ధతి ద్వారా శంకుస్థాపన చేశారు. గతంలో220 కెవి సబ్ స్టేషన్ ఉండగా , దాని సమీపంలోనే మరొకటి ఏర్పాటు చేశారు. అలాగే రెండు మెగా ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ట్రాన్స్ - కో డిఇ భరణి కృష్ణ, ఎడి శ్రీనివాసులు, ఎఇ రామభద్రయ్య, 4వ ఎ వార్డు కౌన్సిలర్ పోతురాజు రత్నాలు, మైదుకూరు పట్టణ యూత్ అధ్యక్షులు ముడియం ప్రసాద్, టిడిపి యువ నాయకులు పసల పవన్, పోతురాజు రాము, భూమిరెడ్డి మనోహర్, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రొఫెసర్‌ను సన్మానిస్తున్న ప్రిన్సిపల్

ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలి : ప్రిన్సిపల్

ప్రజాశక్తి - కడప

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని ముం దుకు వెళ్లాలని ప్రభుత్వ పురుషుల కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి. రవీంద్రనాథ్ సూచిం చారు. ప్రభుత్వ పురు షుల కళాశాలలో జంతు శాస్త్ర శాఖ ఆధ్వర్యంలో గురువారం డిబిటి స్టార్ స్టేటస్‌లో భాగంగా ప్రొఫెసర్ రామకృష్ణ చే అదితి ఉపన్యాసం కార్యక్రమం నిర్వహించారు. ప్రారంభ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించడానికి అహర్నిశలు కష్టపడాలని పేర్కొన్నారు. గొప్ప గొప్ప శాస్త్రవేత్తల అనుభవాలు, ఉపన్యాసాలు ముఖ్యంగా విద్యార్థి దశలో ఎంతగానో తోడ్పడ తాయని తెలియజేశారు. ప్రొఫెసర్ రామకృష్ణ మాట్లాడుతూ తన జీవితంలో ఉన్నత దశను చేరుకో వడానికి నిరంతర శ్రమ ఏ విధంగా ఉపయోగపడింది, ఇప్పుడున్న అధునాతన టెక్నాలజీ అనేది ఏ విధంగా విద్యార్థులకు ప్రాముఖ్యంగా బయోటెక్నాలజీ, బయో ఇన్ఫర్మేటిక్స్ పరిశోధనలలో ఏవిధంగా ఉపయోగపడుతుంది అనే విషయాలను వివరించారు. నూతన పరిశోధనలు పరిష్కార మార్గాలను సూచి ంచడంలో ఏ విధంగా మనిషి మనుగడకు ఉపయోగపడతాయి అనే అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. కార్యక్రమంలో డిబిటి కో- ఆర్డినేటర్ డాక్టర్ సావిత్రి మాట్లాడుతూ పరిశోధనల ప్రాము ఖ్యతలు, పరిశోధనలు మానవులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు పరి ష్కారం చూపగలవాని తెలియజేశారు. జంతు శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ పి.రవి శేఖర్ మాట్లాడుతూ అనుభవజ్ఞుల అనుభవాలు విద్యార్థులను ఇంతగానో ప్రోత్సహిస్తాయని ప్రతి విద్యార్థి తనకంటూ ఒక గమ్యాన్ని నిర్దేశించుకుని లక్ష్యసాధనకు కృషి చేయాలని తెలియజేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం రమేష్, అధ్యాపకులు నాగేంద్ర కుమార్, మహేష్, అపర్ణ, కల్పన, విద్యార్థులు పాల్గొన్నారు.

గండికోట చిత్రలేఖన పోటీ ఉత్సవాలకు ఆహ్వానం

ప్రజాశక్తి- కడప అర్బన్

గండికోట చిత్రలేఖన పోటీ ఉత్సవాలకు విద్యార్థులకు ఆహ్వానం పలుకుతున్నట్లు బాలోత్సవ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు గోపాల్, లక్ష్మీరాజా ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 10న ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు గండికోట చిత్రలేఖన పోటీ ఉంటాయని తెలిపారు. ప్రొద్దుటూరు మున్సిపల్ ప్రైమరీ స్కూల్ (అనిబిసెంట్ మున్సిపల్ హై స్కూల్ కాంపౌండ్)లో పోటీలు ఉంటాయని పేర్కొన్నారు. 6, 7 తరగతుల విద్యార్థులు ఒక విభాగం, ఏదైనా ఒక పండుగ గురించి చిత్రలేఖనం చేయవచ్చని తెలిపారు. ఈ భాగంలో మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులు ఇస్తామని పేర్కొన్నారు. మరో ఐదుగురికి కన్సోలేషన్ బహు మతులు ఉంటాయని పేర్కొన్నారు. పేర్లు నమోదు కోసం 9291463437, 9182830722లలో సంప్రదించాలని తెలిపారు.

హోరాహోరీగా క్రికెట్ మ్యాచ్‌లు

ప్రజాశక్తి - కడప

178 పరుగులు చేసిన వివేకానంద

వైయస్ రాజారెడ్డి ఎసిఎ స్టేడియంలో గుంటూరు అనంతపురం జట్ల మధ్య మ్యాచ్ ప్రారంభమైంది. మొదట బ్యాటింగ్ చేసిన గుంటూరు జట్టు మొదటి ఇన్నింగ్స్ లో 89.3 ఓవర్లలో 276 పరుగులకు అన్ని వికెట్లు కోల్పోయింది. ఆ జట్టులోని డింకు రామ్ చరణ్ 126 పరుగులు (సెంచరీ) చేశాడు. అభినవ్ డేవిడ్ 48 పరుగులు చేశాడు. అనంతపురం జట్టులోని రోహిత్ 4 వికెట్లు తీసుకున్నాడు.

కెఎస్ఆర్ఎం క్రికెట్ మైదానంలో శ్రీకాకుళం నెల్లూరు జట్ల మధ్య మ్యాచ్ ప్రారంభమైంది. మొదట బ్యాటింగ్ ప్రారంభించిన శ్రీకాకుళం జట్టు మొదటి ఇన్నింగ్స్ లో 90.0 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 447 పరుగుల భారీ స్కోరు చేసింది. ఆ జట్టులోని వివేకానంద బ్యాటింగ్ అద్భుతంగా ప్రదర్శించి 178 పరుగులు (సెంచరీ) చేశాడు. నేత్ర కిరణ్ 75 పరుగులు చేశాడు.

కెఒఆర్ఎం క్రికెట్ మైదానంలో కృష్ణ, విజయనగరం జట్ల మధ్య మ్యాచ్ ప్రారంభమైంది. మొదట బ్యాటింగ్ చేసిన కృష్ణ జట్టు మొదటి ఇన్నింగ్స్ లో 78.3 ఓవర్లలో 286 పరుగులకు అన్ని వికెట్లు కోల్పోయింది. ఆ జట్టులోని భానుచంద్ 75, తమన్ సాయి 60 పరుగులు చేశారు. విజయనగరం జట్టులోని మణిధర్మ తేజ రెండు, జహీరుద్దీన్ రెండు వికెట్లు తీసుకున్నారు. అనంతరం మొదటి ఇన్నింగ్స్ ప్రారంభించిన విజయనగరం జట్టు ఆట ముగిసే సమయానికి 9.0 ఓవర్లలో వికెట్ నష్టపోకుండా 23 పరుగులు చేసింది.

అర్హులందరికీ ఉచిత గ్యాస్ : జెసి

ప్రజాశక్తి - కడప

దీపం పథకం-2 ద్వారా అర్హత ఉన్న ప్రతి వినియోగదారుని ఇంటికి 3 ఉచిత గ్యాస్ సిలెండర్లు అందిస్తున్నామని జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ అన్నారు. గురువారం స్థానిక కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో దీపం పథకం-2 పై ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. గత నెల 31 నుండి దీపం పథకం-2 రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించారని చెప్పారు. పథకం కింద ఏడాదిలో అర్హత కలిగిన వినియోగదారునికి మూడు గ్యాస్ సిలిండర్లను ఉచితంగా పంపిణీ చేస్తారని తెలిపారు. నిబంధనల మేరకు అక్టోబర్ 29 నుంచి బుకింగ్ ప్రారంభించారని తెలిపారు. మూడు గ్యాస్ సిలిండర్లను వినియోగదారులకు మూడు బ్లాకులుగా చేసి పంపిణీ చేస్తారని చెప్పారు. ఏప్రిల్ నుంచి జులై వరకు ఒక బ్లాకుగా, ఆగస్టు నుంచి నవంబర్‌కు మరో బ్లాక్, డిసెంబర్ నుండి 2025 మార్చి వరకు బ్లాక్ ఉందని చెప్పారు. ఎవరైతే అర్హత వినియోగదారులున్నారో వారందరికీ ఎస్ఎంఎస్ ద్వారా సమాచారం అందుతుందని చెప్పారు. ఆధార్ నంబరు, బియ్యం కార్డు, యాక్టివ్ ఎల్‌పిజి కనెక్షన్ కల్గి ఉండాలన్నారు. కొంతమంది గ్యాస్ సిలిండర్ కోసం బుక్ చేసినా గ్యాస్ సబ్సిడీ అమౌంట్ ఖాతాలలో జమ కాని పరిస్థితి ఉంటే సంబంధిత గ్యాస్ ఏజెన్సీ వారు వెంటనే పరిష్కరిస్తారని చెప్పారు.

ఖాళీ పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేయాలి

ప్రజాశక్తి - బద్వేలు :

రైల్వేశాఖలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల చేయాలని డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.కె. మస్తాన్ షరీఫ్, ఎస్.కె. రూరల్ కార్యదర్శి యు. బాలగురయ్య పేర్కొన్నారు. గురువారం బద్వేల్ ఆర్‌డిఒ ఎఒకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భగా వారు మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడా లేనంత యువశక్తి మన దేశంలో ఉన్నప్పటికీ ఉపాధి కల్పనలో బిజెపి కేంద్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఖాళీగా ఉన్న 9.8 లక్షల ఉద్యోగాలను భర్తీ చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేట్‌పరం చేసి యువతకు ఉపాధిని దూరం చేస్తుందని, ఫలితంగా భారతదేశాన్ని నిరుద్యోగ భారతంగా మారుస్తుందని వాపోయారు. భారత రైల్వేలో ఇప్పటికే బాగా లాభాలు వచ్చే రైల్వే లైన్లను, రైల్వే స్టేషన్లను పార్సిల్ క్యాటరింగ్ లాంటి వాటిని ప్రయివేట్ వారికి అప్పజెప్పడం వల్ల సామాన్య మధ్య తరగతి ప్రజానీకానికి సర్వీస్ చాలా ఖరీదుగా మారిందని పేర్కొన్నారు. భారత రైల్వేలో 2023 జూన్ 1 నాటికి 2,61,233 పోస్టులు ఖాళీగా ఉంటే, అందులో కేవలం సేఫ్టీ కేటగిరీలో 53,178 పోస్టులు ఖాళీగా ఉన్నట్లు రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ రాజ్యసభలో లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారని వాపోయారు. కేంద్ర ప్రభుత్వం రిటైర్డ్ ఉద్యోగులను విధుల్లోకి తీసుకుంటున్నట్లు ప్రకటించిందని, దీన్ని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) తీవ్రంగా వ్యతిరేకిస్తుందని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు శివకుమార్ పాల్గొన్నారు.

సలహాలు, సూచనలు పంపించాలి

ప్రజాశక్తి - కడప అర్బన్ :

ఉర్దూ భాష అభివృద్ధి, సమస్యలపై సలహాలు, సూచనలు పంపించాలని జాతీ య ఉర్దూ సెమినార్ చీఫ్ ప్యాట్రన్ అమీర్ బాబు కోరారు. గురువారం నగరంలోని రహమతీయ ఫంక్షన్ హాల్‌లో సెమినార్ ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడప నగరంలోని ఎస్‌కెఆర్ మహిళ డిగ్రీ కళాశాలలో ఈనెల 9,10 తేదీలలో ఉర్దూ భాష జాతీయ సెమినార్ ఉంటుందని తెలిపారు. ఇందులో ఉర్దూ భాషాభివృద్ధి, ఉర్దూ భాష, ఉర్దూ పాఠశాలల, కళాశా లల, విశ్వవిద్యాలయాలలో ఉన్న సమస్యలపై చర్చించడానికి సలహాలు, సూచనలు అంజుమన్ తరఖ్ఖి ఉర్దూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ హిదాయతుల్లా సెల్ నంబర్ 9000757727 కు పంపించాలని కోరారు. సమావేశంలో అంజుమన్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ అబ్దుల్ సత్తార్, సభ్యులు అష్రఫ్ అలీ ఖాన్, నజీర్ అహ్మద్, సయ్యద్ రహమతుల్లా, సిరాజ్ బుఖారి, మక్బూల్ పాల్గొన్నారు.

చలో కలెక్టరేట్‌ను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి - బద్వేలు

సిపిఎం ఆధ్వర్యంలో ఈనెల 14న నిర్వహించబోయే చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిపిఎం బద్వేల్ పట్టణ కార్యదర్శి కె.శ్రీనివాసులు పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలోని సుందరయ్య భవనంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్‌డిఎ టిడిపి కూటమి ప్రభుత్వం ప్రకటించిన కరువు మండలాల జాబితాలలో కడప జిల్లాలోని ఏ ఒక్క మండలం కూడా లేకపోవడం చూస్తుంటే సాక్షాత్తు ఇది రాజకీయ కక్ష సాధింపు చర్య లాగా కనబడుతుందన్నారు. జిల్లాలోని 8 నియోజకవర్గాలలో మొదటిసారిగా 5 నియోజకవర్గాలలో టిడిపిని గెలిపించారని వారు గుర్తుచేశారు. కానీ జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు కరువు మండలాలపై జరిగిన అన్యాయంపై మాట్లాడకపోవడం దారుణమన్నారు. జిల్లాలోని రైతులు, రైతు కూలీలు, ప్రజలు నిరసన కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా తరలివచ్చి జయప్రదం కోరారు. సమావేశంలో సిపిఎం బద్వేల్ పట్టణ కమిటీ సభ్యురాలు మోక్షమ్మ, సిపిఎం పట్టణ నాయకులు ముడియం చిన్ని, పి కొండయ్య ,రాజగోపాల్, బాలమ్మ పాల్గొన్నారు.

ఆదివారం సిటీ బస్సు సౌకర్యం

ప్రజాశక్తి- కడప అర్బన్

కడప డిపో నుంచి ఆదివారం ప్రజల సౌకర్యార్థం సిటీ బస్సు తిప్పుతున్నట్లు కడప డిపో మేనేజర్ ఢిల్లేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8,9 గంటలకు సిటీ బస్సు కొత్త బస్టాండ్ నుంచి శిల్పారామం, పాలకొండలు మీదుగా నగర వనానికి చేరుకుంటుందని పేర్కొన్నారు. తిరిగి సాయంత్రం 5, 6 గంటలకు కొత్త బస్ స్టాండ్ వరకు తిప్పుతామని తెలిపారు. టిక్కెట్ ధర కేవలం రూ.20 అని పేర్కొన్నారు. అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని తెలిపారు.



రైతులకు సూచనలిస్తున్న జెడిఎ, అధికారులు

సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

ప్రజాశక్తి - మైదుకూరు(చాపాడు) : మైదుకూరు మండలం శివపురం రైతు సేవ కేంద్రాన్ని గురువారం జిల్లా వ్యవసాయ అధికారి నాగేశ్వరరావు సందర్శించి రైతులతో ముఖాముఖి నిర్వహించారు. అనంతరం జొన్న, మినుము పంటలలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని రైతులకు సూచించారు. జొన్న పంటను సందర్శించి కత్తెర పురుగు నివారణకు డెలిగేట్ లేదా బార జెడ్2.5 మీలీ నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. ఆముదం, బంతి వంటి ఎర పంటలను జొన్న, మొక్కజొన్నలో చుట్టూ కంచె పంటగా వేసుకోవాలని సూచించారు. ఇంటిగ్రేటెడ్ అగ్రికల్చర్ ల్యాబ్‌ను సందర్శించి విత్తన, ఎరువుల నమూనా పరీక్ష ఫలితాలు, పురోగతి గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎడిఎ కృష్ణమూర్తి, ఎఒ పసల ప్రసన్న, రైతు సేవా కేంద్రం సిబ్బంది హరిత, జేడీవీ పాల్గొన్నారు.

పంటకు బీమా చేయండి

ప్రజాశక్తి - బ్రహ్మంగారిమఠం : పంట బీమా చేయండి.. రక్షణ కవచంగా పొందండి అని గ్రామ వ్యవసాయ సహాయక అధికారి శివకుమార్ రైతులకు సూచించారు. మండల పరిధిలోని సోమిరెడ్డి పల్లె-1 రైతు సేవ కేంద్ర పరిధిలోని రైతులతో ఆయన మాట్లాడుతూ రబీ-2024-25, ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన ద్వారా రబీ పంట కాలంలో వరి, నువ్వులు, వేరుశనగ, పెసలు, జొన్నలు, మినుములు పొద్దుతిరుగుడు, ఉల్లిగడ్డ సాగు చేసే రైతులు బీమా పంట బీమాను డిసెంబర్ 15లోపు చెల్లించాలని తెలిపారు. **ముద్దనూరు :** పంటలు సాగు చేసిన తర్వాత ఇష్టానుసారంగా క్రిమి సంహారక మందులు వాడకూడదని కెవికె ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ శాస్త్రవేత్త డాక్టర్ వీరయ్య, ఏరువాక కేంద్రం సమన్వయకర్త శాస్త్రవేత్త డాక్టర్ అంకయ్య కుమార్ రైతులకు సూచించారు. యామవరం గ్రామంలో వారు సాగు చేసిన వివిధ పంటలను శాస్త్రవేత్తలు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు సాగు వివరాలను రైతులను అడిగి తెలుసుకున్నారు. సాగు చేసిన పలు రకాల పంట్ల మొక్కలు పరిశీలించి సూచనలు చేశారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ కె.సునీల్ కుమార్, డాక్టర్ పి.శ్రీవల్లి, వ్యవసాయ అధికారి వెంకట కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వ నియంతృత్వానికి నిదర్శనం ఎస్పి బదిలీ

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు : బదిలీపై కడప జిల్లాకు వచ్చి 120రోజులు గడవకముందే అకస్మాత్తుగా ఎస్పిని ప్రభుత్వం బదిలీ చేయడం కూటమి ప్రభుత్వ నియంతృత్వ పోకడలకు నిదర్శనమని వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు ప్రసాదరెడ్డి పేర్కొన్నారు. స్థానిక వైసిపి నాయకుడు పోరెడ్డి నరసింహారెడ్డి ఇంట్లో గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎస్పి హర్షవర్ధన్ రాజు ను ప్రభుత్వం అకారణంగా బదిలీ చేసిందన్నారు. హర్షవర్ధన్ రాజు వచ్చిన తర్వాత జిల్లాలో జూదం, మట్కా ఇసుక రవాణా, అప్రజాస్వామిక చర్యలు 80 శాతం అదుపులోకొచ్చాయన్నారు. తప్పుడు కేసులు పెట్టేందుకు ఒప్పుకోకపోవడం వల్ల ప్రభుత్వానికి నచ్చక బదిలీ వేటు వేసిందన్నారు. టిడిపి వారికి, వారి అక్రమ ఆదాయానికి అనుకూలంగా లేకపోవడం వల్ల, ప్రజాస్వామ్యబద్ధంగా వ్యవహరించడం వల్ల పోలీస్ అధికారిపై బదిలీ వేటు వేశారన్నారు. సోషల్ మీడియా రవీంద్రరెడ్డి ఇష్యూ సాకుతో అన్నారు. పౌరులకు వారి ఆస్తులకు, మహిళల మానప్రాణాలకు రాజకీయపక్షం లేకుండా రక్షణ కల్పించడమే ప్రజాస్వామ్యంలో పోలీస్ విధి అన్నారు. కార్యక్రమంలో వైసిపి కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

క్రైం కార్నర్

రోడ్డు ప్రమాదంలో భార్యాభర్తలు దుర్మరణం

ప్రజాశక్తి - ఒంటిమిట్ట : కడప-తాడిపత్రి జాతీయ రహదారి ఆంజనేయస్వామి దేవస్థానం ఎదురుగా ద్విచక్ర వాహనం, లారీ ఢీకొన్న సంఘటనలో జాన శివశంకర్ (40), శైలజ (35) అనే భార్యాభర్తలు మృతి చెందారు. గురువారం కమలాపురం వైపు నుంచి ద్విచక్ర వాహనంలో వస్తుండగా గుజరాత్ రాష్ట్రానికి చెందిన గూడ్స్ కంటైనర్ లారీ ఢీకొంది. భార్య శైలజ అక్కడికక్కడే మృతి చెందగా, భర్త మార్గమధ్యంలో చనిపోయారు. పోలీసులు అందించిన వివరాల మేరకు.. మృతులు కడప ప్రకాష్ నగర్‌కు చెందినవారు. జాన శివప్రసాద్ భాకరాపేట బెటాలియన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నారు. భార్యతో కలిసి ఉదయాన్నే కమలాపురం మండలం చదిపిరాల గ్రామంలోని బంధువుల ఇంటికి వెళ్లి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. గాయాలైన భర్త శివప్రసాద్‌ను 108 ద్వారా కడప రిమ్స్‌కు తీసుకెళ్తుండగా మార్గమధ్యంలో మృతి చెందారు. వీరికి ఇద్దరు పిల్లలు లక్కీ,విగ్నేష్. ప్రమాదం జరిగిన వెంటనే డ్రైవర్ లారీని అక్కడే వదిలేసి పరారీలో ఉన్నాడు. కేసు దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

అప్పు తీర్చలేక కూలీ ఆత్మహత్య

ప్రజాశక్తి - వేంపల్లె : వేంపల్లె పంచాయతీ పరిధిలోని రాజారెడ్డి నగర్‌లో నివాసం ఉంటున్న లోడి చిట్టిబాబు(33)అనే వ్యక్తి అప్పులు తీర్చలేక జీవితంపై విరక్తితో ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ తిరుపాల్ నాయక్ తెలిపారు. మృతుడి తల్లి లోడి జీవమ్మ ఫిర్యాదు మేరకు వివరాలు.. చిట్టిబాబు ఇటుకల బట్టీలో కూలి పనులు చేసుకొని జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో బట్టీ యజమాని అయిన బ్రహ్మయ్య వద్ద తన అవసరాల కోసం చిట్టిబాబు రూ1లక్ష అప్పు చేశాడు. అది తీర్చలేక జీవితంపై విరక్తితో గురువారం మధ్యాహ్నం తన ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యానుకు చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

నిప్పంటించుకుని మహిళ మృతి

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

బ్రాహ్మణపల్లి రోడ్డు ఎస్‌బిఐ నగర్ విజయమ్మ కాలనీలో నివాసముంటున్న యాదవ్ గుంట రాజేశ్వరి (48) గురువారం నిప్పంటించుకొని మృతి చెందింది. పోలీసుల కథనం మేరకు.. పులివెందులకు చెందిన సదాశివారెడ్డితో ఆమెకు 30ఏళ్ల క్రితం వివాహమైంది. వీరికి ఇద్దరు కుమారులు. భర్త వ్యవసాయ పనులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. పదేళ్లుగా ఆమెకు మానసికంగా ఆరోగ్యం సరిగాలేదు. ఈ పరిస్థితుల్లో రాజేశ్వరి గురువారం జీవితం మీద విరక్తి చెంది ఇంటిలో ఎవరూలేని సమయంలో నిప్పంటించుకుంది. భర్త ఇంటికి వచ్చి చూడగా బాత్రూం సమీపంలో మంటలు వస్తుండడంతో అక్కడికి వెళ్లి మంటలను అదుపు చేశారు. చికిత్స కోసం ఆమెను 108లో పులివెందుల ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రథమ చికిత్స అనంతరం పరిస్థితి విషమంగా ఉండడంతో కడపకు తీసుకెళుతుండగా మార్గమధ్యంలో మృతి చెందింది.

దిష్టిబొమ్మలా వాటర్ గ్రిడ్ పథకం

గడువు ముగిసినా పూర్తికాని నిర్మాణ పనులు - రూ.232 కోట్లు ఖర్చు చేసినా కనిపించని ఫలితం

నిర్మాణంలో ఉన్న నీటి ట్యాంకులు, అసంపూర్తిగా ఉన్న వాటర్ గ్రిడ్ భవనం

ప్రజాశక్తి - లింగాల

గ్రామీణ ప్రాంత ప్రజలకు సురక్షితమైన తాగునీరు సరఫరా చేసేందుకు పార్నపల్లె వద్ద చేపట్టిన వాటర్ గ్రిడ్ పథకం నీరుగారిపోతోంది. క్షేత్రస్థాయిలో చేపట్టిన పథకం నిర్మాణాలు ప్రస్తుతం అగిపోయాయి. ఈ పరిస్థితుల్లో సురక్షితమైన తాగునీటి కోసం ఎదురుచూసిన 299 గ్రామాల ప్రజలకు నిరాశ ఎదురైంది. ఇందుకు కారణం అధికారుల అలసత్వం, గుత్తేదారుల నిర్లక్ష్యంగా స్పష్టంగా కనిపిస్తోందనే ఆరోపణలున్నాయి. ఈ వాటర్ గ్రిడ్ పథకం ద్వారా పులివెందుల నియోజకవర్గంలోని 299 గ్రామాలకు 24 గంటలూ తాగునీటిని సరఫరా చేయాలనే లక్ష్యంతో రూ.480 కోట్ల వ్యయంతో నిర్మాణాలు చేపట్టారు. ఆశించిన ఫలి తాన్నివ్వకపోవడంతో ఆయా గ్రామాల్లో తీవ్ర నీటి ఎద్దడి నెలకొంది. కాంట్రాక్టర్లు 2022 మే 2న చేసుకున్న ఒప్పందం ప్రకారం 2024 మే 2లోపు పూర్తి కావాల్సి ఉంది. ఆ మేరకు పనులు పూర్తి చేయడంలో కాం ట్రాక్టర్లు విఫలమయ్యారు. 1,078 కిలోమీటర్ల వరకు పైప్‌లైన్ నిర్మాణాలు చేయవలసి ఉండగా, 729 కిలో మీటర్ల పనులు మాత్రమే పూర్తి చేశారు. వాటితోపాటు 249 నీటి ట్యాం కులుగానూ 85 శాతం మాత్రమే పనులు పూర్తికాగా, ఫిల్టర్ మీడియా, వాష్ వాటర్ ట్యాంకు, ఇతర పనులు పెండింగ్‌లో ఉన్నాయి. కొన్నిచోట్ల నీటి ట్యాంకుల నిర్మాణానికి స్థల సమస్య ఉత్పన్నమవుతోంది. పథకం పూర్తి కావడానికి కేటాయించిన రూ.480 కోట్లలో రూ.232 కోట్లు వ్యయం చే శారు. పూర్తిస్థాయిలో నిర్మాణమై సత్ఫలితాలివ్వలేదని, ఇంతవరకు ఖర్చు చేసి న రూ.232కోట్లు వృథా అని పలువురు పేర్కొంటున్నారు. గడువు దాటి ఏళ్లుగడుస్తున్నా లక్ష్యం నెరవేరకపోవడంతో ఆయా గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

కూటమి ప్రభుత్వంపై ఆశలు..

వైసిపి ప్రభుత్వ పాలనలో చేపట్టిన వాటర్ గ్రిడ్ పనుల అగ్రిమెంట్లు గడువు పూర్తియినా ఆ మేరకు పనులు పూర్తి కాలేదు. ఆ పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉంది. కూటమి ప్రభుత్వం స్పందించి వాటర్ గ్రిడ్ పథకాన్ని పూర్తి చేసి, రానున్న వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

ప్రతిపాదనలు పంపాం..

చేసుకున్న అగ్రిమెంట్లు గడువు ముగిసింది. ఈ క్రమంలో ప్రభుత్వం మారింది. క్షేత్రస్థాయిలో పనులు చేపట్టేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాం.

- విజయభాస్కర్, ఇఇ, ఆర్‌డబ్ల్యుఎస్

గ్రూప్-2 మెయిన్స్ వాయిదా వేయాలి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు(పుట్టపర్తి సర్కిల్)

గ్రూప్-2 మెయిన్స్ పరీక్షలను షెడ్యూల్ ప్రకారం కాకుండా మరో రెండు నెలలు వాయిదా వేయాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరనాల శివకుమార్ కోరారు. ఎపిపిఎస్‌సి షెడ్యూల్ ప్రకారం జనవరి 5 నుంచి మెయిన్స్ పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. స్థానిక కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశంలో శివకుమార్ మాట్లాడుతూ అనేక పోరాటాల తర్వాత గ్రూపులకు సంబంధించి గత సంవత్సరం చివర్లో 899 పోస్టులకు ఎపిపిఎస్‌సి ప్రకటన విడుదల చేసిందన్నారు. 2024 ఫిబ్రవరి 25న ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహించిందన్నారు. దాదాపు నాలుగు లక్షల మంది నిరుద్యోగ అభ్యర్థులు పరీక్ష రాశారని, ఏప్రిల్ 10న ఫలితాలు ప్రకటించారన్నారు. మెయిన్స్‌కు 1:100 ప్రకారం తీసుకొని జూలై 28న నిర్వహించాల్సిన పరీక్షను ఎపిపిఎస్‌సి చైర్మన్ లేకపోవడంతో వాయిదా వేస్తూ వచ్చారని తెలిపారు. ఇప్పటికే డిసెంబర్ చివరి వారంలో పోలీస్ కానిస్టేబుల్, ఈవెంట్స్ రైల్వే పరీక్షలు వంటివి ఉండడం వల్ల సమయం సరిపోదన్నారు. ఇంకా రాష్ట్ర బడ్జెట్ ప్రవేశపెట్టనందున సిలబస్‌లో ఆంధ్రప్రదేశ్ అర్థశాస్త్రం ఎలా చదవగలరని చైర్మన్ ఆలోచించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు డేవిడ్ రాజ్, ప్రొద్దుటూరు పట్టణ నాయకులు వెంకటేష్ పాల్గొన్నారు.

జమ్మలమడుగు రూరల్ : నిరుద్యోగులు చాలా కాలం నుంచి ఎంతో ఆశగా ఎదురుచూస్తున్న గ్రూప్-2 మెయిన్స్ పరీక్షల షెడ్యూల్ ఏపీపీఎస్సీ జనవరి 5 నుండి కాకుండా రెండు నెలల పాటు వాయిదా వేయాలని డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు కె.ప్రసాద్ కోరారు. గురువారం స్థానిక ఎన్జీవో కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో అంజి, నవీన్, నరసింహ పాల్గొన్నారు.

కడప అర్బన్ : గ్రూప్-2 మెయిన్ పరీక్షలను రెండు నెలల పాటు వాయిదా వేయాలని డివైఎఫ్ఐ నగర కన్వీనర్ విజయ్ కోరారు. గురువారం ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అనేక పోరాటాల తర్వాత గ్రూపులకు సంబంధించి గత సంవత్సరం చివర్లో 899 పోస్టులకు ఏపీపీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసిందన్నారు. సమావేశంలో ఉదయ్ పాల్గొన్నారు.

కేన్సర్ పట్ల ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలి



ర్యాలీ నిర్వహిస్తున్న ఆరోగ్య సిబ్బంది

ప్రజాశక్తి - కడప అర్బన్

కేన్సర్‌పై ప్రజలకు అవగాహన అవసరమని వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ కె. నాగరాజు అన్నారు. గురువారం జిల్లా వైద్య ఆరోగ్య కార్యాలయం ఎదుట ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ ఐటిఐ సర్కిల్ వద్ద ఉన్న గాంధీ విగ్రహానికి చేరుకుంది. ఈ సందర్భంగా డాక్టర్ నాగరాజు మాట్లాడుతూ కేన్సర్‌పై విజయం స్క్రీనింగ్ తోనే సాధ్యం అనే నినాదంతో ప్రజలకు అవగాహన కల్పించాలని ర్యాలీ చేపట్టామని చెప్పారు. 18 సంవత్సరాలు దాటిన వారికి మూడు రకాల కేన్సర్ టెస్టులు చేస్తామని పేర్కొన్నారు. ఈనెల 14 నుంచి ఇంటింటికి వెళ్లి ఈ పరీక్షలు చేస్తామని తెలిపారు. నోరు, రొమ్ము, గర్భాశయ ముఖద్వారం కేన్సర్‌కు సంబంధించిన లక్షణాలు ఉంటాయని చెప్పారు. ఎన్‌సిడి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రమేష్, డిపిఎంఒ డాక్టర్ శశిభూషణం, డిఎల్ఎటిఒ డాక్టర్ రవి, డిసిబిఒ డాక్టర్ సునీత, ఆరోగ్యశ్రీ కో - ఆర్డినేటర్ డాక్టర్ బాల ఆంజనేయులు, అర్బన్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ ఉబేదుల్లా, సిబ్బంది, కార్యకర్తలు, ఆశలు పాల్గొన్నారు.

కాశినాయన : ముందస్తు పరీక్ష చేయించుకుంటే కేన్సర్ నుంచి తప్పించుకోవచ్చుని నర్సాపురం ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు ప్రశాంతి. పుష్ప పేర్కొన్నారు ప్రపంచ క్యాన్సర్ దినోత్సవ సందర్భంగా మండల కేంద్రమైన నరసాపురంలోని డాక్టర్లు ఆరోగ్య సిబ్బంది, విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్యాన్సర్ పై విజయం స్క్రీనింగ్‌తో సాధ్యం అనే నినాదంతో గ్రామంలోని పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

వేంపల్లె : కేన్సర్ పట్ల ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండి సకాలంలో చికిత్సలు పొందాలని ప్రభుత్వ వైద్యురాలు స్వాతిసాయి సూచించారు. తాళ్లపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో కేన్సర్ దినోత్సవం సందర్భంగా గురువారం ప్రభుత్వాసుపత్రి నుంచి నాలుగు రోడ్ల కూడలి వరకు వైద్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా 2023లో దాదాపు కోటి మంది కేన్సర్‌తో మరణించారని తెలిపారు. ఈ వ్యాధి రోగులు ప్రతి రోజూ దాదాపు 26 వేల మంది వరకు ప్రాణాలు కోల్పోతున్నట్లు చెప్పారు. అలసట, శ్వాస తీసుకోడంలో ఇబ్బందులు చర్మంలో గడ్డలు, శరీర బరువులో మార్పులు, పుండ్లు, దీర్ఘ కాలంగా దగ్గు వంటి సమస్యలు ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలని కోరారు. సకాలంలో వైద్య పరీక్షలు చేసుకొని కేన్సర్ నిర్మూలించేందుకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో వైద్యులు నిజాముద్దీన్, పృథ్వీ, సిహెచ్ఒ వెంకట రత్నం, హైల్త్ ఎడ్యుకేటర్ షఫీ ఉన్నిసా, ఎంపిహెచ్ఇఒ ఫక్రుద్దీన్, సూపర్ వైజర్ వెంకటలక్ష్మి, అరుణదేవి, సిహెచ్ఒ, ఎఎన్ఎం, ఆశాలు పాల్గొన్నారు.

చాపాడు : చాపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ ఓబులేసు, నక్కలదిన్నె ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో డాక్టర్ కావ్య మాధురి, ఖాదర్‌పల్లె సచివాలయంలో డాక్టర్ శ్రీవాణి ఆధ్వర్యంలో కేన్సర్ వ్యాధిపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి ఎం.రాఘవయ్య, సూపర్‌వైజర్స్ సరస్వతి, బాబూరెడ్డి, ఎంఎల్‌హెచ్‌పిలు కీర్తి, అరుణ, ఫార్మసీ అధికారి సుభాషిణి, ల్యాబ్ టెక్నీషియన్ పద్మావతి, స్టాఫ్ నర్స్ సునీత, ఎఎన్ఎంలు సుజాత, మేరీ, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు జయమ్మ, గౌతమీ, రోజమ్మ పాల్గొన్నారు.

ఖాజీపేట : ప్రతి ఒక్కరూ క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలని మైదుకూరు సామాజిక ఆరోగ్య కేంద్రం గైనకాలజిస్ట్ శ్రీలలిత, కౌమర ఆరోగ్య కౌన్సిలర్ సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. మండల పరిధిలోని సుంకేసుల సమీపంలోని కస్తూరిబా పాఠశాలలో జాతీయ క్యాన్సర్ దినోత్సవ సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు కౌమర ఆరోగ్యంపై వివరించారు. కార్యక్రమంలో వైద్యులు ముబీన్, ఆయేషా సుల్తాన్, ఆరోగ్య విస్తరణ అధికారి నాగభూషణం పాల్గొన్నారు.

ప్రొద్దుటూరు : కేన్సర్‌పై విజయం స్క్రీనింగ్‌తో సాధ్యమవుతుందని వైఎంఆర్ కాలనీ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ హిమబిందు తెలిపారు. జాతీయ కేన్సర్ దినం సందర్భంగా గురువారం క్యాన్సర్‌పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ ముందస్తు పరీక్ష కేన్సర్‌కు రక్ష అన్నారు. కేన్సర్ లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అనంతరం పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సిఇఒ ఎంవి సుబ్బారెడ్డి, ఆరోగ్య కార్యకర్తలు,ఆశాలు, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

బ్రహ్మంగారిమఠం : ప్రతి మనిషికి ప్రభుత్వం ఉచితంగా కేన్సర్ పరీక్షలు నిర్వహిస్తుందని బద్వేల్ డివిజన్ డిప్యూటీ డిఎంహెచ్ఒ డాక్టర్ మల్లేష్ తెలిపారు. గురువారం ఆయన బి.మఠం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నేషనల్ కేన్సర్ అవేర్నెస్ డే ర్యాలీకి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ ఎన్.సంపత్ కుమార్, సూపర్వైజర్ ఎస్. పుష్పరాజు, రమణమ్మ ఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్ మాధవ, సిహెచ్ఒలు, ఆశా కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

ఖాతాదారులకు మెరుగైన సేవలు

ప్రజాశక్తి - సింహాద్రిపురం

ఖాతాదారులకు మెరుగైన సేవలందించడమే లక్ష్యమని సింహాద్రిపురం ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ మేనేజరు కృష్ణకిషోర్ పేర్కొన్నారు. గురువారం ఆయన బ్రాంచ్ మేనేజర్‌గా బాధ్యతలు చేపట్టారు. ఆయన నంద్యాల నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న శివశంకర్ గుంతకల్‌కు బదిలీ అయ్యారు. బాధ్యతల స్వీకరణ అనంతరం మేనేజర్ మాట్లాడుతూ ఖాతాదారులకు ప్రభుత్వం మంజూరు చేసే అన్ని రకాల రుణాలను విరివిగా అందిస్తామన్నారు. డ్వాక్రా సంఘాలకు రుణాలను మంజూరు చేసి ప్రోత్సహిస్తామన్నారు. రైతులకు సంబంధించి పంట రుణాలను ప్రభుత్వ లక్ష్యం మేరకు ఇవ్వనున్నట్లు ఆయన వివరించారు.

ప్లాస్టిక్ నిషేధానికి సహకరించాలి

మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

వ్యాపారస్తులతోపాటు ప్రజలు కూడా ప్లాస్టిక్ నిషేధానికి సహకరించాలని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున కోరారు. పట్టణ పరిధిలోని శివాలయం వీధి, కోనేటి కాల్వ వీధి, గాంధీరోడ్డు ప్రాంతాల్లో గురువారం శానిటేషన్ విభాగం ఆధ్వర్యంలో ప్లాస్టిక్‌పై దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిబంధనల మేరకే ప్లాస్టిక్ కవర్లు, వస్తువులు వినియోగించాలన్నారు. దాదాపు 150 కిలోల ప్లాస్టిక్ కవర్లు సీజ్ చేశారు. నిబంధనలను అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు.

ట్రాఫిక్ నియమాలను వివరిస్తున్న ఇన్‌స్పెక్టర్ జావీద్

'బీరం'లో ట్రాఫిక్‌పై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి - ఖాజీపేట : విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన ఉండాలని, ట్రాఫిక్ నియమాలు అనుసరిస్తే ప్రమాదాలను నివారించవచ్చని ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ జావీద్ పేర్కొన్నారు. గురువారం జిల్లా పరిషత్ కాంప్లెక్స్‌లో ఉన్న బీరం శ్రీధర్‌రెడ్డి జూనియర్ కళాశాలలో ట్రాఫిక్ నియమ, నిబంధనలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొజెక్టర్ ద్వారా ట్రాఫిక్ నియమాల గురించి జావీద్ వివరించారు. ద్విచక్ర వాహనాలు నడిపేవారు హెల్మెట్ తప్పక ధరించాలన్నారు. కరెస్పాండెంట్ బీరం సుబ్బారెడ్డి మాట్లాడుతూ.. ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించడం వల్లనే ప్రమాదాలు అధికంగా చోటు చేసుకుంటున్నయని తెలిపారు. కార్యక్రమంలో బీరం శ్రీధర్‌రెడ్డి విద్యాసంస్థల డైరెక్టర్ స్వాతి శ్రీకాంత్, కళాశాల ప్రిన్సిపల్ బషీర్ అహ్మద్, అధ్యాపకులు, ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అనాథ వృద్ధులకు అన్నదానం

ప్రజాశక్తి - వేంపల్లె : రాజీవ్ నగర్ కాలనీలో ఉన్న మదర్ థెరిస్సా అనాథ వృద్ధాశ్రమంలో గురువారం వేంపల్లెకు చెందిన బండ్లపల్లె పుల్లారెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన కుమారుడు ఎపిడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షుడు శివకేశవరెడ్డి అన్నదానం చేశారు. పండ్లు, స్వీట్స్ అందజేశారు. అనాథ వృద్ధులకు అన్నదానం చేయడం ఎంతో ఆనందాన్ని కలిగించిందని దాత పేర్కొన్నారు. ఆశ్రమ నిర్వాహకుడు వెంకట సుబ్బయ్య, మడక మారుతి ప్రసాద్, వేమయ్య పాల్గొన్నారు.

మాఫియాను పట్టుకోవడంలో వైఫల్యం

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) : ప్రొద్దుటూరులో రేషన్ బియ్యం మాఫియా చేలారేగుతున్నా వారిని పట్టుకోవడంలో రెవెన్యూ అధికారులు వైఫల్యం చెందారని రాయలసీమ పరిరక్షణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ములపాకు ప్రతాప్‌రెడ్డి ఒక ప్రకటనలో ఆరోపించారు. స్థానిక తహశీల్దార్, జమ్మలమడుగు ఆర్‌డిఒ చర్యలు తీసుకోవడంలో విఫలం చెందారని పేర్కొన్నారు. వైఎంఆర్ కాలనీలోని బియ్యం విషయంలో అధికారులు తీవ్ర నిర్లక్ష్యం వహించారని అన్నారు. రెవెన్యూ అధికారులు ఉదాసీనతగా వ్యవహరించడం సరికాదని, కిందిస్థాయి రెవెన్యూ అధికారుల పాత్రపై విచారణ జరిపించాలన్నారు. ప్రొద్దుటూరు బియ్యం మాఫియాలో పలువురు డాన్‌లు ఉన్నారని తెలిపారు.

ప్రజలకు దూరమవుతున్న ప్రజా రవాణా సంస్థ

ప్రజాశక్తి - వేంపల్లె : టిడిపి కూటమి పాలనలో, గత వైసిపి పాలనలో కూడా ప్రజా రవాణా రోజురోజుకూ ప్రజలకు దూరం అవుతున్నట్లు పిసిసి అధికార ప్రతినిధి తులసిరెడ్డి పేర్కొన్నారు. గురువారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ నానాటికీ తీసికట్టు నాగం భట్లు అన్నట్లుంది రాష్ట్రంలో ఆర్‌టిసి పనితీరన్నారు. డిజిపి ద్వారకా తిరుమల రావునే ఇన్‌ఛార్జి ఎండిగా కొనసాగడం ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణికి నిదర్శనమన్నారు. రెగ్యులర్ ఎండీని వెంటనే నియమించాలని డిమాండ్ చేశారు. బస్సుల సంఖ్యతోపాటు సిబ్బంది సంఖ్య పెంచాలని తులసిరెడ్డి కోరారు. మ్యానిఫెస్టోలో చెప్పిన విధంగా త్వరలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేయాలని డిమాండ్ చేశారు.

శ్మశాన వాటికకు దారి ఏర్పాటు

ప్రజాశక్తి - బ్రహ్మంగారిమఠం : బ్రహ్మంగారిమఠంలోని శ్మశాన వాటికకు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు గురువారం టిడిపి నాయకులు దారి ఏర్పాటు చేయించారు. కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు ఎస్సార్ శ్రీనివాసులరెడ్డి, బోలా శ్రీనివాసులు, తిప్పన మాధవ నాయుడు, సారె రామానాయుడు, కక్కయ్య అన్నదాన సత్రం చైర్మన్ సొమిరెడ్డిపల్లి చలపతి, ఎమ్మార్పీఎస్ నాయకులు నారాయణ మాదిగ, సిపిఎం మండల కమిటీ సభ్యులు గండి సునీల్‌కుమార్, పురుషోత్తం రెడ్డి, సుబ్బయ్య పాల్గొన్నారు.

తహశీల్దార్‌ను బెదిరించారని అరెస్టు

ప్రజాశక్తి - మైదుకూరు(చాపాడు)

మైదుకూరు తహశీల్దార్ నరేంద్ర రాజసింహ ఫిర్యాదు మేరకు వైసిపి నాయకులు నేట్లపల్లి శివరామ్, రామాంజనేయులును గురువారం మైదుకూరు పోలీసులు అరెస్టు చేశారు. పోలీసులు అందించిన వివరాల ప్రకారం.. నేట్లపల్లి సోదరులు భూ సమస్యకు సంబంధించి తహశీల్దార్ కార్యాలయానికి వెళ్లి ఆయనను బెదిరించినట్లు తహశీల్దార్ ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశామన్నారు. తహశీల్దార్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో ఆయన స్పందించి పోలీసులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి మాట్లాడుతూ రాజకీయ కక్షలో భాగంగానే తమ నాయకులను పోలీసులు అరెస్టు చేశారన్నారు. రాజకీయ నాయకులు కేవలం ఐదు సంవత్సరాలు మాత్రమే అధికారంలో ఉంటారని, అధికారులు తమ ఉద్యోగ కాలం పూర్తయ్యే వరకు పని చేయాల్సి ఉంటుందన్నారు. రాజకీయ ఒత్తిళ్లకు తలవంచకుండా నిబద్ధతతో పని చేయాలన్నారు. పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఎమ్మెల్యే వారిని పరామర్శించి ధైర్యం చెప్పారు. వైసిపి నాయకులు రెడ్యం వెంకటసుబ్బారెడ్డి, వైస్ చైర్మన్ షరీఫ్, నాయ కులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ జమ్మలమడుగు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టులో
ఇ.ఎ.నెం. 91/2023
ఇ.పి.నెం. 11/2018
ఒ.యస్.నెం. 10/2017

గాలి లక్ష్మి నారాయణ రెడ్డి, తండ్రి వెంకట రెడ్డి, వయస్సు 36 సం.లు, వ్యవసాయం, 23/239 నాగలకట్ట వీధి, జమ్మలమడుగు టౌన్ & మండలం, కడప జిల్లా **-పిటీషనర్/డిహెచ్ఆర్**

వర్సెస్

చల్లా మనోహర్ రెడ్డి పోతి వారసులు చలా వర లక్ష్మి మరియు ఇతరులు **-రెస్పాండెంట్స్/జేడిఆర్**

To

R5: చల్లా కృష్ణ శ్వేత, తండ్రి మనోహర్ రెడ్డి, వయస్సు 32 సం.లు, హిందు, 2/596 బెల్లాల వీది, జమ్మలమడుగు టౌన్ & మండలం, కడప జిల్లా

నోటీసు

ఇందుమూలముగా నీకు తెలియచేయటం ఏమనగా, చనిపోయిన చల్లా మనోహర్ రెడ్డి కి నిన్ను వారసురాలిగా చేర్చకోరుచూ పిటీషనర్ దాఖలు చేసిన పిటీషన్, నీ హాజరు కొరకు 11.11.2024 తేదికి వాయిదా ఉన్నందున ఇందుకు నీకు ఎద్దైన ఆక్షేపణలు ఉన్న ఆ రోజు ఉదయం 10:30 గం. లకు రాజశ్రీ కోర్టు వారి ఎదుట హాజరై తలుపుకొనవలెను. లేనంతట విషయం మీ పరోక్షంలో తీర్మానించబడుతాయని తెలియచేయటమైనది.

వాయిదా తేదీ- 11.11.2024.

(కోర్టు ఉత్తర్వు మేరకు)
ఎంఎస్ చంద్ర శేఖర్ రెడ్డి
పిటీషనర్ తరుపు లాయర్, జమ్మలమడుగు

మహారాజశ్రీ నంద్యాల ప్రిన్సిపాల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టు
O.S. No 367/2021

M. నాగార్జున కుమార్ ... పిటిషనరు /వాది

వర్సెస్

సగిలి రామ మోహన్ రెడ్డి ...రెస్పాండెంటు /ప్రతివాది

ప్రతివాదికి దావా సమను ప్రకటన

ప్రతివాది : సగిలి రామ మోహన్ రెడ్డి S/o. సగిలి సుబ్బా రెడ్డి, వయసు 50 సం॥ హిందూ, వ్యాపారము, నివాసం H.No. 6/780, శంకరాపురం, కడప. ప్రస్తుత నివాసం H.No. 6/767 పై అంతస్తు, శంకరాపురం, కడప నగరం & జిల్లా.

పై నమోదుగల దావా నందు వాది మీ వద్ద నుండి తనకు రావలసిన తేది: 07-09-2017 బాపతు ప్రామిసరీ నోటు నందలి రు.1,00,000/- (అక్షరాల ఒక లక్ష రూపాయలు మాత్రము) వడ్డీతో సహా రు.1,79,600/- లు రాబట్టు కొనుటకుగాను ప్రతివాది అయిన మీపై దావా దాఖలు చేసి ఉన్నారు. కావున ఈ దావా నందు మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్నయెడల పై కోర్టు నందు స్వయముగాకానీ, లాయర్ ద్వారా కానీ 28-11-2024 వ తేదీన ఉదయం 10-30 గంటలకు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ యందు పరోక్షంగా తీర్మానం చేయబడునని తెలియజేయడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వాయిదా తేదీ : 28-11-2024

షేక్ నూమన్ భాష
సయ్యద్ సర్దార్,
పిటిషనరుపరం న్యాయవాదులు,
నంద్యాల.
సెల్ : 939261488, 9395555150

మహారాజశ్రీ జమ్మలమడుగు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టులో
ఇ.ఎ. నెం.96/2023
ఇ.పి.నెం. 12/2018
ఒ.యస్.నెం. 11/2017

గాలి గురు భాస్కర్ రెడ్డి, తండ్రి వెంకటరెడ్డి, వయస్సు 38 సం॥లు వ్యవసాయం 23/239 నాగలకట్ట వీధి, జమ్మలమడుగు టౌన్ మండలం, కడప జిల్లా **...పిటీషనర్/డిహెచ్ఆర్**

వర్సెస్

చల్లా మనోహర్ రెడ్డి పోతి వారసులు చల్లా వర్లలక్ష్మి మరియు ఇతరులు **...రెస్పాండెంట్స్/జేడీఆర్**

To

R5: చల్లా కృష్ణ శ్వేత, తండ్రి మనోహర్ రెడ్డి, వయస్సు 32 సం॥లు, హిందు. 2/596 బెల్లాలవీధి, జమ్మలమడుగు టౌన్ మండలం, కడప జిల్లా

నోటీసు

ఇందుమూలముగా నీకు తెలియచేయటం ఏమనగా, చనిపోయిన చల్లా మనోహర్ రెడ్డికి నిన్ను వారసురాలిగా చేర్చ కోరుచూ పిటీషనర్ దాఖలు చేసిన పిటీషన్, నీ హాజరు కొరకు 11.11.2024 తేదికి వాయిదా ఉన్నందున ఇందుకు నీకు ఎవైన ఆక్షేపణలు ఉన్న ఆ రోజు ఉదయం 10.30 గం. లకు రాజశ్రీ కోర్టు వారి ఎదుట హజరై తెలుపుకొనవలెను. లేనింతట విషయం మీ పరోక్షంలో తీర్మానించబడుతాయని తెలియ చేయటమైనది.

వాయిదా తేదీ- 11.11.2024.

(కోర్టు ఉత్తర్వు మేరకు)
ఎంఎస్ చంద్ర శేఖర్ రెడ్డి
పిటీషనర్ తరుపు లాయర్, జమ్మలమడుగు

IN THE COURT OF HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, KADAPA
I.A.No. 39/2024
O.S.No. 143/2024

Thummaluru Venkata Subba Reddy S/o Rami Reddy, Hindu, aged about 45 years, Business, residing at Kanuparthi Village, Chennur Mandal, Kadapa District. **...Peitioner/Plaintiff**

Vs

Tamatam Bala Krishna Reddy S/o Subba Reddy, Hindu, aged about 50 years, Business, resident of Kondapeta Village, Chennur Mandal, Kadapa District. **...Respondent/Defendant**

SUMMONS TO RESPONDENT

పై దావాలోని పిటిషనర్, పిటిషన్ షెడ్యూల్ దాఖల ఆస్తిని జప్తు చేయమని కోరుచూ పై దావాలో పై పిటిషన్ దాఖలు చేసి ఉన్నారు. సదరు పిటిషన్‌లో మీ హాజరు నిమిత్తమై వాయిదా 9.12.2024న ఉన్నది.కావున మీరు 9.12. 2024న ఉదయం 10.30గం॥లకు పై కోర్టులో స్వయము గా గానీ లేదా వకీలు ద్వారా గానీ హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

//By Order of the Court//
M.SAI NIRANJAN BABU
M.SAI VAMSI KRISHNA
Advocates,
KADAPA.

IN THE COURT OF HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, KADAPA
O.S.No. 143/2024

Thummaluru Venkata Subba Reddy S/o Rami Reddy, Hindu, aged about 45 years, Business, residing at Kanuparthi Village, Chennur Mandal, Kadapa District. **...Plaintiff**

Vs

Tamatam Bala Krishna Reddy S/o Subba Reddy, Hindu, aged about 50 years, Business, resident of Kondapeta Village, Chennur Mandal, Kadapa District. **...Defendant**

SUMMONS TO DEFENDANT

పై దావాలోని వాదికి నీవు ప్రామిసరీ నోటు రిత్య మరియు దావా దాఖలు చేయు తేదీ వరకు అయిన వడ్డీ కలిపి మొత్తం రూ.7,68,307/- డబ్బు రాబట్టు కొనుటకు వాది నీ పైన పై కోర్టులో దావా దాఖలు చేసి ఉన్నారు. పై దావాలో మీ హాజరు నిమిత్తమై వాయిదా 9.12.2024న ఉన్నది.కావున మీరు 9.12.2024న ఉదయం 10.30గం॥ లకు పై కోర్టులో స్వయముగా గానీ లేదా వకీలు ద్వారా గానీ హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొన వలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

//By Order of the Court//
M.SAI NIRANJAN BABU
M.SAI VAMSI KRISHNA
Advocates,
KADAPA.

మహారాజశ్రీ గౌరవ రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, కడప
ఓ.యస్.నెం. 37 /2021

వి.యన్.ముని రెడ్డి, తండ్రి వి.డి.రామిరెడ్డి, హిందూ, వయస్సు 54 సం॥లు, హెల్త్ అసిస్టెంట్, చెన్నూరు పి.యస్., నివాసం డోర్ నెం.24/25, పాత కడప, కడప మండలం, కడప జిల్లా. **...వాది**

Vs

వై.శివ ప్రసాద్, తండ్రి వై.వెంకట రామ రాజు, హిందూ, వయస్సు 49 సం॥లు, ఉద్యోగి, సూపర్వైజర్, ప్రైమరీ హెల్త్ సెంటర్, సంబేపల్లి మండలం, వై.యస్. కడప జిల్లా, నివాసం డోర్ నెం. 6-256-2, శంకరాపురం, చిన్నచౌక్, కడప నగరం, కడప జిల్లా. **...ప్రతివాది**

నోటీసు

పై నెంబరు గల దావాలో ప్రదివాది అయిన నీపైన దావా డబ్బులు రాబట్టుకొనుటకు వాది సివిల్ కేసు దాఖలు చేసియున్నాడు. నీవు నోటీసులు, తీసుకొనకపోవడం వలన రాజశ్రీ కోర్టు వారు పేపరు ప్రకటన కోరియున్నారు. కావున 8.11.24తారీఖున ఉదయం 10:30 గం॥లకు పై తెలిపిన కోర్టు యందు నీవు గానీ, నీ తరపున వకీలు గానీ, హాజరై ఏమైనా ఆక్షేపణలు ఉన్నయెడల తెలుపుకొనవలెయును లేనంతట నీ పరోక్షముగా తీర్మానించబడును.

వాయిదా తేది : 08-11-2024

//By Order of the Court//
షేక్ ఖాజా మొహిద్దీన్
న్యాయవాది, కడప.
సెల్ నెం. 9440534086.

IN THE COURT OF THE ADDL.SENIOR CIVIL JUDGE, ANANTAPURAMU.
I.A.No:48/2022, I.A.No:49/2022 in O.S.No:614/2014

Between:
P.Chinna Naga Lakshmamma **...Petitioner/Plaintiff**

and

S.Nagalakshmaiah (died) P.Parameswara and others **...Respondants/Defendants**

NOTICE TO RESPONDENT NO.13 & 14

R13: S.Krishnaveni W/o Late Nagalakshmaiah,

R14: S.Keerthi D/o Late Nagalakshmaiah

Both are R/at D.No:10/144, C/o Lakshmi Beanty Parlour, K.K.Street, Proddutur, Kadapa Dist.

పై నెంబరు కేసులో రెస్పాండెంట్లు అయిన మీ హాజరు నిమిత్తము 12/11/2024వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(కోర్టు ఉత్తర్వుల మేరకు)

A.SURESH KUMAR, Advocate,
Ananthapuramu.

B.RAMAKRISHNA NAIK, Advocate,
Ananthapuramu. Cell No.8121240102.